తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
24-04-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 247 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB జయభేరి

# తాగుబోతు కెసిఆర్ అప్పులకుప్ప చేశారు



- రూ.3900 కోట్ల లోటుతో రాష్ట్రాన్ని కెసిఆర్ తనకు అప్పగించారు
- కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో రూ.26 వేల కోట్లు మిత్తీ కట్టాం
- మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1300 కోట్లు ఆర్టీసి చెల్లించాము
- కొడంగల్ సెగ్మెంట్ మద్దూరులో కార్యకర్తలతో రేవంత్ రెడ్డి

**జయభేరి, మహబూబ్నగర్, ఏప్రిల్ 23:**

మారుమూల కొడంగల్కు కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ నుంచే సిఎం వరకు తన ప్రస్థానం ఇక్కడే ప్రారంభమైందని, ఎవరికైనా ఇచ్చే స్థాయికి కొడంగల్ను కాంగ్రెస్ చేర్చిందన్నారు. కొడంగల్ సెగ్మెంట్ మద్దూరులో కార్యకర్తలతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పాలమూరు నుంచి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ను ఎంపిగా గెలిపిస్తే ఫాంహౌస్లో పడుకున్నాడని, కెసిఆర్లా ఫాంహౌస్లో పడుకోకుండా ప్రజల్లోకి తాను పోతున్నానని స్పష్టం చేశారు.చెపినా ఒక్క మాటలను కెసిఆర్ నిలబెట్టుకోలేదని, రూ.3900 కోట్ల లోటుతో రాష్ట్రాన్ని కెసిఆర్ తనకు అప్పగించారని, కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో రూ.26 వేల కోట్లు మిత్తీ కట్టామని, మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1300 కోట్లు ఆర్టిసి చెల్లించామని, తాగుబోతు కెసిఆర్ చేతిలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని రేవంత్ ధ్వజమెత్తారు. పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, తాను రుణమాఫీ చేస్తే కెసిఆర్, హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా? అని సవాల్ విసిరారు. రైతులతో బ్యాంకు అధికారులు జాగ్రత్తగా ఉండాలని, రైతులను బ్యాంకర్లు ఇబ్బంది పెడితే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ను దొంగదెబ్బ తీయాలని బిఆర్ఎస్, బిజెపి వాళ్లు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.మక్తల్ ఎత్తిపోతలకు ఆనాడు బిజెపి నేత డికె అరుణ అడ్డుకోవడంతో పాటు కృష్ణా జలాలు, రైల్వే లైన్ రాకుండా చేశారని విమర్శలు గుప్పించారు. మంత్రిగా ఉండి డికె అరుణ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, శత్రువు చేతిలో కత్తివై పాలమూరు కంట్లో పొడుస్తున్నావని అరుణకు చురకలంటించారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి, గోడల మీద రాస్తే వీధుల్లోకి వస్తే అది భక్తి కాదని బిజెపి ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు.




## ఎవరి లబ్ధి కోసమో టాపింగ్!?

...మిగతాది 2 లో




## త్వరలో ఫ్రీ బస్సులకు మంగళం

...మిగతాది 3 లో



## ప్రజలు ఇప్పుడు యూ టర్న్

...మిగతాది 4 లో




## ఇవాళ్టి నుంచి కేసీఆర్ బస్సుయాత్ర

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 23:**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఈ క్రమంలోనే బుధవారం నుంచి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ నుంచి బస్సు యాత్ర చేయనున్నారు. కేసీఆర్ యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్, ప్రణాళికలు అన్ని సిద్ధం చేశారు. దీంతో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఈ యాత్రకు సంబంధించిన బస్సు కు ఈ రోజు తెలంగాణ భవన్ లో ప్రత్యేక పూజలు చేయించారు. ఏప్రిల్ 24 నుంచి 17 రోజుల పాటు ఈ బస్సు యాత్ర కొనసాగనుండగా.. మిర్యాలగూడలో ఈ యాత్ర ప్రారంభం మై మే 10న సిద్దిపేటలో బహిరంగ సభతో యాత్ర ముగియనుంది. మొత్తంగా 17 రోజుల పాటు జరిగే బస్సు యాత్రలో 21 చోట్ల రోడ్ షోలు

...మిగతాది 2 లో



## కేసీఆర్ అంటే హిస్టరీ ఆఫ్ తెలంగాణ

- అందుకే రేవంత్ నాపై కక్ష పెంచుకున్నారు..
- ఇంజనీరింగ్ భాషే తెలియదు..

**జయభేరి, హైదరాబాద్:**

కాంగ్రెస్ నాటకాలు ప్రజలకు తెలిసిపోయాయి.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం.. కేసీఆర్ ఆనవాళ్లను తీసేస్తామని రేవంత్ అన్నారు.. మీరు కూర్చున్న సచివాలయం నేను కట్టిందే.. యాదాద్రి ఆలయం కట్టింది నేనే కూలగొడతారా..? కేసీఆర్ అంటే హిస్టరీ ఆఫ్ తెలంగాణ.. నా ఆనవాళ్లను తీసేయడం ఎవరి వల్లా కాదు.. ఓటుకు నోటు కేసులో పట్టించినందుకే.. రేవంత్ రెడ్డి నాపై కక్ష పెంచుకున్నారు.. అంటూ


# ఎందుకు బీజేపీకి ఓటేయ్యాలి



చేవెళ్ల లోక్ సభ పరిధిలోని రాజేంద్ర నగర్ లో జరిగిన రోడ్ షో లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. మోడీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200 ల సీట్లు కూడా వచ్చేలా లేవు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్ కు మంచి సీట్లు రావాలె. బీఆర్ఎస్ కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటది.

...మిగతాది 2 లో

## ప్రారంభమైన సలేశ్వరం జాతర



**జయభేరి, మహబూబ్ నగర్, ఏప్రిల్ 23:**

తెలంగాణ అమరనాథ్గా పేరుగాంచిన సలేశ్వరం జాతర ప్రారంభమైంది. చుట్టూ అడవి.. కొండ,కోనలు.. జలపాతాలు.. పచ్చని ప్రకృతి రమణీయతతో అలరారే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయలోని గుహలో కొలువైన లింగమయ్య దర్శనం సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ప్రతిఏటా మూడు రోజులపాటు కొనసాగనున్న ఈ జాతరకు ఒక్క తెలంగాణ నుంచే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాలనుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ఏప్రిల్ 24వ తేదీ వరకు, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే భక్తులను అడవిలోకి అనుమతిస్తారు. చైత్రశుద్ధ పౌర్ణమినాడు లింగమయ్య స్వామిని భక్తులు దర్శించుకుంటారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు కిలోమీటర్ల మేర కాలినడకన కొండలు, గుట్టలు దాటుకుంటూ సలేశ్వరం గుడివద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. అందుకే ఈ యాత్ర అమరనాథ్ యాత్రగా పేరుగాంచింది.



## కవితకు జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు

**జయభేరి, హైదరాబాద్:**

ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి షాక్ తగిలింది. ఆమె జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో 14 రోజులు పొడిగించింది. మంగళవారంతో ఆమె కస్టడీ ముగియగా.. ఈడీ, సీబీఐ అధికారులు ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరు పరిచారు. కస్టడీ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో న్యాయస్థానం అందుకు అంగీకరించింది. మే 7 వరకూ కవితకు కస్టడీ పొడిగిస్తూ న్యాయమూర్తి జస్టిస్ కావేరీ బవేజా తీర్పు వెలువరించారు. అటు, ఇదే కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సైతం మే 7 వరకూ న్యాయస్థానం కస్టడీ పొడిగించింది. దీంతో అప్పటివరకూ వీరిద్దరూ తీహార్ జైలులోనే ఉండనున్నారు.కవిత బయటకు వస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎందుకు బీజేపీకి ఓటేయ్యాలి

తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి బుద్ధి చెప్పాలని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలె. బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బహుబలి కాసాని జ్ఞానేశ్వర్. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉంది. అది తప్పని నిరూపించాలె. చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారు. అందరం కలిసి కాసాని అన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలే. రైతుల దగ్గరకు వెళ్లి రూ. 2 లక్షల హామీ నెరవేరిందా అడగాలె. మీరంతా బహుబలి సినిమా చూశారా? అందులో రెండు పార్ట్ లు ఉన్నట్లే. రేవంత్ రెడ్డి మోసం పార్ట్ 1 అయిపోతుంది. మోసం పార్ట్2 సీక్వెల్ పెట్టుకున్నాడు రేవంత్ రెడ్డి. ఒకసారి మోసపోయింది చాలాదా? ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడి తప్పు. రెండో సారి మోసం పోతే నమ్మిన వాళ్లది తప్పని అన్నారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒకవైపు...100 రోజుల అబద్దాల పాలన ఒక వైపు. రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, రైతుబీమా, కేసీఆర్ కిట్ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ఎంతో మంచి చేసిండు. చేవెళ్లలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నాం. వికారాబాద్ ను జిల్లా చేసుకున్నాం. 111 జీవోను కూడా ఎత్తివేసింది కేసీఆర్ మాత్రమే అన్నది గుర్తు చేసుకోవాలె. బీజేపీ పదేళ్లలో ఏమీ చేశారో చెప్పి ఓటు అడుగుమంటే చెప్పేందుకు ఒక్కటి లేదు. మోడీ తెలంగాణకు ఒక్క కాలేజ్ పెట్టినవా, స్కూల్ ఇచ్చినవా, జాతీయ ప్రాజెక్ట్ ఇచ్చినవా? ఏమీ ఇచ్చినవ్. రాముడితోని మనకు పంచాయితీ లేదు. రాముడు అందరివాడు. మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలె. ఆడబిడ్డలు ఆలోచించాలె. మోడీ సిలిండర్ ధరను ఎంత పెంచిండో గుర్తు చేసుకోవాలె. క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికీ పెట్రోల్, డిజీల్ ధరలు పెంచిను. 70 రూపాయల పెట్రోల్ ను 110 చేసినందుకా? డిజీల్ రేట్లు పెంచినందుకా? సిలిండర్ రేట్లు పెంచినందుకా? పప్పు, ఉప్పులు ఫిరం చేసినందుకా? ధరలు పెంచినందుకా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలి? బండి సంజయ్ మాత్రం మోడీ దేవుడు అంటాడు. ఆయన దేనికి దేవుడో చెప్పుమంటే చెప్పడు. రాజకీయాల కోసం మతాన్ని వాడుకునే బీజేపీకి కచ్చితంగా మన బుద్ధి చెప్పాలె. ఈ ప్రాంతానికి బీజేపీ ఏం చేసిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు అడుగుతాడు. కృష్ణానీళ్లలో వాటా తేల్చుమంటే పదేళ్లుగా దాన్ని తేల్చలేదు. పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వమంటే ఇవ్వని పార్టీ అంటే బీజేపీయే. బీజేపీని అడ్డుకునేది ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమేనని అన్నారు.

## కేసీఆర్ బస్సుయాత్ర

నిర్వహించేలా షెడ్యూల్ ఖరారైంది. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో రోడ్ షోతో కేసీఆర్ ఎన్నికల ప్రచారం ప్రారంభమై.. సిద్దిపేటలో జరిగే సభతో ముగియనుంది. వేసవి తీవ్రత నేపథ్యంలో.. సాయంత్రం 5.30 గంటల తర్వాత ఈ రోడ్ షోలను ప్రారంభిస్తారు. రోడ్ షో ముగిశాక ఆయా ప్రాంతాల్లో స్థానికంగా రాత్రి బస చేస్తారు. బస్సుయాత్ర సాగే రూట్లలో ఉదయం పూట స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రైతుల పంట పొలాలు, కల్లాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేసీఆర్ సందర్శించనున్నట్టు బీఆర్ఎస్ తెలిపింది. ఇక బస చేసే ప్రాంతాల్లో విద్యార్థులు, యువత, మహిళలు, మైనారిటీలు, వివిధ సామాజిక వర్గాలతో కేసీఆర్ భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆదిలాబాద్, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గాల పరిధిలో కేసీఆర్ రోడ్ షోలు లేవు. అయితే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మహబూబ్నగర్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో బహిరంగ సభలు నిర్వహించే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. హైదరాబాద్ పరిసర లోక్సభ నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్రావుల రోడ్ షోలు ఉంటాయి. ఏప్రిల్ 24న మిర్యాలగూడ, సూర్యాపేటలలో.. 25న భువనగిరిలో, 26న మహబూబ్నగర్లో, 27న నాగర్కర్నూల్లో, 28న వరంగల్లో, 29న ఖమ్మంలో, 30న తల్లాడ, కొత్తగూడెంలలో, మే 1న మహబూబాబాద్లో, 2న జమ్మికుంటలో, 3న రామగుండంలో, 4న మంచిర్యాలలో, 5న జగిత్యాలలో, 6న నిజామాబాద్లో, 7న కామారెడ్డి, మెదక్లలో, 8న నర్సాపూర్, పటాన్చెరులలో, 9న కరీంనగర్లో, 10న సిరిసిల్లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. చివరిగా 10వ తేదీనే సిద్దిపేటలో బహిరంగ సభ నిర్వహించనున్నారు.

## జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు

ఉందని.. కేసు విచారణ పురోగతిపైనా ప్రభావం ఉంటుందని ఈడీ తరఫు న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఆమె అరెస్ట్ చట్టబద్ధంగానే జరిగిందని కోర్టుకు వివరించారు. మరోవైపు, కవితకు కస్టడీ పొడిగింపు అవసరం లేదని, ఈడీ కొత్తగా ఏ అంశాలను జత చేయలేదని ఆమె తరఫు న్యాయవాది రాణా తెలిపారు. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజు నుంచి ఆరోపిస్తున్నారని.. కొత్తగా ఏమీ చెప్పడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, కేసు దర్యాప్తునకు సంబంధించి వివరాలను ఈడీ కోర్టుకు అందజేసింది. 60 రోజుల్లో కవిత అరెస్ట్ పై చార్జ్ షీట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపింది. లిక్కర్ స్కాం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైలులో కవిత ఉన్నారు. మళ్లీ ఏప్రిల్ 11న సీబీఐ కూడా అదే కేసులో ఆమెను అరెస్టు చేసింది. ప్రశ్నించిన అనంతరం కోర్టులో హాజరు పరచగా కస్టడీ విధించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్నారు. మంగళవారంతో జ్యుడీషియల్ కస్టడీ ముగియగా ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు ఆమెకు కస్టడీ పొడిగిస్తూ తీర్పు ఇచ్చింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. దీనిపై ఆమె బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా మే 2న తీర్పు వెల్లడి కానుంది.

## కేసీఆర్ అంటే హిస్టరీ ఆఫ్ తెలంగాణ

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ పట్టుబడ్డారని.. తెలంగాణను అస్థిరపరిచేందుకు రేవంత్ కుట్ర చేశారంటూ కేసీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణను ఎడారి చేసేందుకు కాంగ్రెస్ చూస్తుందని.. రాష్ట్రాన్ని నాశనం చేస్తుంటే సహించనంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడం నుంచి రిపేర్ వరకు కేసీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 50 వేల మంది రైతులను తీసుకెళ్లి ధర్నా చేస్తానని.. ఎవరు అడ్డం వచ్చినా కాళేశ్వరం రిపేర్ చేయిస్తా అంటూ KCR అన్నారు. రూ.100 కోట్లతో పిల్లర్లను రిపేర్ చేయొచ్చు.. కాంగ్రెస్ ప్రభుత్వం బ్లాక్ని రిపేర్ చేయకపోయినా.. వందేళ్ల వరకు మిగతా బ్లాక్లు పదిలంగా ఉంటాయన్నారు. మహానదులపై కట్టే ప్రాజెక్టుల్లో లోపాలు సహజమని.. తెలంగాణకు నీళ్లు తేవాలని మాత్రమే చూశామని.. కానీ.. తనను బద్నాం చేయాలని కాంగ్రెస్ నీళ్లు వదల్లేదన్నారు. రైతుల పంటలను ఎండబెట్టారని కేసీఆర్ పేర్కొన్నారు. ఉత్తమ్కుమార్ దారుణంగా మాట్లాడారని.. చూస్తూ ఊరుకోను అంటూ పేర్కొన్న కేసీఆర్ ఎవరు అడ్డం వచ్చినా కాళేశ్వరం రిపేర్ చేయిస్తా అంటూ స్పష్టంచేశారు. తెలంగాణపై సమైక్యపాలకులు వివక్ష చూపారని.. ఒక్క ప్రాజెక్ట్ను కూడా పూర్తి చేయలేదని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రాజెక్టులను మొదలుపెట్టి వదిలేశారని.. ఎత్తిపోతల మినహా తెలంగాణకు ప్రత్యామ్నాయం లేదంటూ తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ 85 మీటర్ల ఎత్తులో ఉంటుంది.. సమ్మక్క బ్యారేజీ దగ్గర 70 మీటర్ల ఎత్తు ఉంది.. సీతమ్మసాగర్ దగ్గర 47 మీటర్ల ఎత్తు ఉందని తెలిపారు. కాకతీయులు 75 వేల చెరువులు నిర్మించారు.. నిజాంరాజులు కూడా చెరువులను కొనసాగించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ తాను చేయలేదని.. తనకు ఇంజినీరింగ్ భాషే తెలియదంటూ కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ అవసరాలకు తగ్గట్టు రీడిజైన్ చేశామని.. సమైక్య పాలనలోనే ఎత్తిపోతలకు అనుమతులు.. దశలవారీగా నీటిని ఎత్తిపోసేలా ప్లాన్ చేశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్కు ఎలాంటి ధోకా లేదు అంటూ కేసీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరంలో 200 కి.మీ అండర్ టన్నెల్స్ ఉన్నాయి.. A గ్రేడ్ ప్రాజెక్ట్ అని సర్టిఫికెట్ వచ్చింది.. మేడిగడ్డకు సంబంధం లేకుండా నీళ్లు తీసుకోవచ్చు.. వరద ఉన్నప్పుడు గోదావరి నుంచి నీళ్లు తీసుకోవచ్చన్నారు. మేడిగడ్డలో 80కి పైగా గేట్లు ఉన్నాయి.. కాళేశ్వరం నిల్వ సామర్థ్యం 16 టీఎంసీలు.. 150 టీఎంసీల రిజర్వాయర్లు కట్టామని.. 200 టన్నెల్స్ క్షేమంగా ఉన్నాయన్నారు. రిజర్వాయర్స్, 1500 కి.మీ కాలువలు బాగున్నాయని తెలిపారు. మేడిగడ్డలో 2 పిల్లర్లు కొద్దిగా పగుళ్లు వచ్చాయి. నిర్వహణ కోసం ఈఎన్సీని కూడా నియమించామని కేసీఆర్ వివరించారు. రూ.4 వేల కోట్లతో 1200 చెక్డ్యామ్లు నిర్మించామన్నారు.

తెలంగాణలో ఫోన్ టాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతూ.. సరికొత్త ధారావాహిక ప్రసారాన్ని తలపిస్తూ.. టాప్ ఫైవ్ క్రైమ్ సిరీస్ లో ఒకటిగా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు., మన దేశంలో ప్రతి వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి.. అదుపుతప్పితే పరిస్థితులను చక్కదిద్దటానికి పటిష్టమైన చట్టాలు ఉన్నాయి., అసలు భారతీయ టెలిగ్రాఫ్ చట్టం ఏం చెబుతోంది..?!

# ఎవరి లబ్ధి కోసమో టాపింగ్!?

## భారతీయ టెలిగ్రాఫ్ చట్టం ఏం చెబుతోంది..?!



జయభేరి, హైదరాబాద్ :

ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ 1885లోని సెక్షన్ 5(2) ప్రకారము ఫోన్లను ట్యాప్ చేసే హక్కు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది., దేశభద్రతకు, పరిపాలన వ్యవస్థకు భంగం కలిగించే అనుమానాస్పద వ్యక్తులు యొక్క ఫోన్ సంభాషణలను సంబంధిత అధికారులు ట్యాప్ చేసేముందు హోం మంత్రిత్వ శాఖ నుండి ముందుగా అనుమతి తీసుకోవాలి., ఆ అభ్యర్థన సహేతుకమైనది అని భావిస్తే సదరు మంత్రిత్వ శాఖ అనుమతి ఇస్తుంది., అలా అనుమతి లేని పక్షాన టాపింగ్ కి పాల్పడిన ఏ వ్యక్తులైన, వ్యవస్థలైన శిక్షార్హమైన నేరానికి పాల్పడినట్లే., ఇక తాజాగా తెలంగాణలో టెలిఫోన్ టాపింగ్ వ్యవహారం ఎస్ఐబి డిఎస్పీ ప్రణీత్ రావు డిసెంబర్ 4వ తేదీ అనగా శాసనసభ ఫలితాలు వెలువడిన మరుసటి రోజు తాను ప్రత్యేకంగా సిద్ధం చేసుకున్న ఆఫీసు కార్యాలయంలోని 42 హార్డ్ డిస్క్ లను ఎలక్ట్రిక్ కటర్ తో ముక్కలుగా నాశనంచేసి వాటిని నాగోల్ మూసి నది బ్రిడ్జి కింద పారేసి వాటి స్థానంలో కొత్త హార్డ్ డిస్క్ లు ఏర్పాటు చేయడంతో అనుమానం వచ్చిన ఎస్పీ రమేష్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన నేరానికి ఫిర్యాదు చేశాడు., ఈ సంఘటనే టెలిఫోన్ టాపింగ్ విషయం బయటకు రావడానికి నాంది పలికింది., అదుపులోకి తీసుకోవాలన్న పోలీసుల నుంచి ప్రణీత్ రావు తప్పించుకోవాలని చూసి నాటకీయంగా సిరిసిల్లలో అరెస్టు అయ్యాడు., ఇక అప్పటినుంచి విచారణలో ఒక్కో అధికారుల పేర్లు బయటపడ్డాయి., తిరుపతన్న.,భుజంగరావు, ప్రభాకరరావు, రాధాకిషన్ రావు, వేణుగోపాలరావు,గట్టు మల్లు ఇలా పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న వీరంతా ట్యాపింగ్ చేయడంలో ప్రధాన పాత్రధారులు.,

అయితే ఈ అధికారులంతా ఏం ఆశించి టాపింగ్ కి పాల్పడ్డారు..?!

ఈ ఫోన్ టాపింగ్ వ్యవహారంలో వినిపిస్తున్న ప్రధానమైన ఊహాగానాలు ఏమిటంటే..

అప్పటి అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా విపక్ష నేతల ఫోన్లు టాప్ చేసి.. వారి కదలికలను గమనిస్తూ.. ప్రధానంగా ఆర్థిక లావాదేవీలపై దృష్టి పెట్టి.. వాటిని పట్టుకోవడమే ఏకైక ధ్యేయంగా ఈ ఫోన్ టాపింగ్ వ్యవహారం సాగిందనేది దర్యాప్తులో వెల్లడైన విషయాలు.,

ఇది అధికార పార్టీ కోసం తమ అధికారాలను అతిక్రమించి ఈ అధికారులు చేసిన తప్పుడు వ్యవహారం., ఈ ఫోన్ టాపింగ్ వ్యవహారానికి ముందుగా ఇజ్రాయిల్ దేశం నుంచి అత్యాధునిక ట్యాపింగ్ సిస్టం కొనుగోలు చేసి హైదరాబాద్ లోని ఆఫీసులో తనకు గాను సొంత ఆఫీసు రూమ్ సెట్ చేసుకున్న ప్రణీత్ రావు.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో టాపింగ్ కోసం వార్ రూములను ఏర్పాటు చేసి అక్కడ తాను ఆదేశించిన వ్యక్తులపై టాపింగ్ చేయడానికి గాను తనకు అనుకూలంగా వ్యవహరించే పోలీసులను నియమించాడు., ఈ చక్రంలో హోంగార్డు నుంచి ఎస్ఐ, సీఐ రేంజ్ వరకు ఉన్నారని తెలుస్తోంది., ఇందులో మరో ట్విస్ట్ ఏమిటంటే ఈ ట్యాప్ వ్యవహారంలో పని చేసే చాలామంది హోంగార్డు, కానిస్టేబుల్స్ కు తాము ఏం చేస్తున్నామో కూడా తెలియకపోవడం కొసమెరుపు.,

ఇందులో టాపింగ్ బాస్ అయినా ప్రణీత్ రావ్ స్వామికార్యంతో పాటు స్వకార్యం కూడా చేసుకున్నాడు., తాను టార్గెట్ గా చేసుకున్న బడాబడా పారిశ్రామికవేత్తలను, రియల్ ఎస్టేట్, కాంట్రాక్టర్లు, హవాలా ముఠాల యొక్క ఫోన్స్ టాప్ చేసి డబ్బులు ఇమ్మని బెదిరించాడు., ఆయనతోపాటు వార్ రూమ్స్ లో పనిచేసే అధికారులు సైతం తమ పరిధిలో బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు., ఆ క్రమంలో మహిళలని సైతం లైంగికంగా వేధించారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి., అంటే అధికారం మాటున అక్రమ దందాకు తెర తీశారు., ఎవరి ఆశీస్సులతో చేశారో తెలియదు గానీ.. దందాను దర్జాగా.. వ్యాపారుల బలహీనతలని తమ బలంగా మార్చుకొని సంపాదనని మూడు పువ్వులు ఆరు కాయలుగా మలుచుకున్నారు., మనిషి సహజ నైజం తప్పులు చేయడం., మనిషి చేసే తప్పుల్ని ఈ ప్రకృతి కొంత వరకే సహిస్తుంది., మితిమీరితే ఎంతటి వ్యక్తులైనా సరే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు., ఈ మొత్తం ఫోన్ టాపింగ్ వ్యవహారంలో రాజకీయ నాయకుల పాత్రను పూర్తిగా పక్కన పెట్టి చూస్తే.. మిగిలిన అధికారులంతా ఉన్నత స్థాయి ఉద్యోగులే.. ఒక ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగం రావాలంటే లక్షల మంది పోటీపడే పరీక్షలో ఒక్కడిగా గెలవాలి., వందల సంఖ్యలో ఉన్న పోస్టులకు లక్షల మంది పోటీపడే పరీక్షలో మేటిగా నిలబడితేనే గ్రూప్ వన్ స్థాయి ఉద్యోగం దక్కుతుంది., అటువంటి పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలు సాధించిన ఈ అధికారులకు 60 ఏళ్ల సర్వీసు ఉంటుంది., నీతిగా నిజాయితీగా నికార్సుగా పనిచేస్తే ప్రమోషన్లు, పేరు ప్రఖ్యాతులు ఖచ్చితంగా వస్తాయి., దానికి రాజ్యాంగం ప్రకారం సర్వీసు రూల్స్ ఉన్నాయి., అయినా కూడా ఐదేళ్లకోసారి మారే ప్రభుత్వ ప్రాపకానికి ఈ అధికారులు ఎందుకు వెంపర్లాడుతున్నారనేది అర్థం కాని ప్రశ్న., ఎవరి లబ్ధి కోసమో టాపింగ్ కు పాల్పడ్డ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తప్పులు చేసి తమతో సమానమైన ఇతర అధికారుల ముందు దోషులుగా నిలబడి వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సంజాయిషీలు ఇచ్చుకోవలసిన దుస్థితి తెచ్చుకోవడం ఎందుకు..?! కర్మానుసారమే ఫలితాలు ఉంటాయని పురాణాల కాలం నుంచి ఈ కలికాలం వరకు ఎన్నో ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి కదా..!

రాజకీయ నాయకుల మేలు కోసం ప్రభుత్వ అధికారులు చేసే చట్ట విరుద్ధమైన పనుల వల్ల పూర్తిస్థాయిలో లబ్ధి పొందేది కేవలం రాజకీయ నాయకులు మాత్రమే..

ప్రజల మెప్పు పొందడానికి ఒక రాజకీయ పార్టీ ప్రత్యర్థి రాజకీయ పార్టీపై విమర్శలు చేస్తూ ఉంటాయి., ఆ విమర్శ చేసే సందర్భం ఎంత బలంగా ఉంటే.. అది తమ పార్టీకి అంత ఉపయోగంగా ఉంటుందని అందరి ప్రగాఢ నమ్మకం., అలా ప్రత్యర్థి పార్టీని వేలెత్తి విమర్శించే సందర్భంలో.. వారి తప్పులను ఎత్తి చూపే క్రమంలో ముందుగా ఇరుక్కుపోయేది ప్రభుత్వ అధికారులు.. చాలా తేలిగ్గా తప్పించుకుపోయేది రాజకీయ నాయకులు., రాజకీయాల్లో ఆరోపణలు, ప్రత్యారోపణలు అత్యంత సహజంగా మారిన ప్రస్తుత తరుణంలో ఒక పార్టీ మరొక పార్టీపై దుమ్మెత్తి పోయడం.. ఒకరినొకరు విమర్శించుకునే విషయాలపై ప్రజలు పెద్దగా స్పందించడం లేదు., కానీ చట్టాల అతిక్రమణ, అధికార దుర్వినియోగం చేయడం వల్ల ఉద్యోగ వ్యవస్థలో ఉన్నత స్థాయికి ఎదగాల్సిన అధికారులు కోర్టుల చుట్టూ.. ఎంక్వైరీ ఆఫీసర్ల చుట్టూ తిరుగుతూ.. జైలు జీవితం గడుపుతూ తమ విలువైన జీవితాన్ని.. స్వలాభం చూసుకునే స్వార్థపూరిత రాజకీయ నాయకుల కొరకు బలి చేసుకుంటున్నారు.,

ఈ వికృత క్రీడలో ఎందరో ఉన్నత ఉద్యోగులు బలిపశువులైనారు., ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన తెలుగు రాష్ట్రాలలో ఎందరో ఉద్యోగులు ప్రత్యక్ష ఉదాహరణలుగా ఉన్నారు., తమ ముందు బాధితులుగా నిలబడ్డ తోటి ఉద్యోగులనుంచి గుణపాఠాలు నేర్చుకొని చట్టం పరిధిలో ఎందుకు ఉద్యోగాలు చేయలేకపోతున్నారు..?! ఉద్యోగంలోకి చేరే ముందు చేస్తున్న ప్రమాణాలు ఎందుకు గట్టున పెడుతున్నారు?!

ఒక ఉద్యోగి పైకి ఎదగడానికి ఖచ్చితమయినా సర్వీసు నిబంధనల ప్రకారం గ్యారెంటీ కార్డు ఉంటుంది., కానీ

ఏ గ్యారెంటీ కార్డు లేని రాజకీయ నాయకుల ప్రాపకానికి తలొగ్గి పనిచేస్తున్నారు. దేశంలో ఎన్నో వ్యవస్థలకు స్వతంత్రంగా పనిచేసే హక్కుల్ని రాజ్యాంగం ప్రసాదించింది., అటువంటి వ్యవస్థలన్నీ అధికారంలో ఉన్న పార్టీల కబంధహస్తాలలోకి జారిపోవడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం., ప్రజాస్వామ్యం పచ్చగా పరిఢవిల్లాలంటే.. దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ నాయకుల విచక్షణతో పాటు.. ప్రభుత్వ అధికారుల బాధ్యతాయుతమైన, క్రమశిక్షణాయుత, నీతి నిజాయితీలతో కూడిన పరిపాలన ఎంతో అవసరం., ఐదేళ్లకోసారి అధికార బదిలీ జరిగే నాయకులను పక్కన పెడితే.. చట్టానికి విధేయులుగా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు ఎవరికి విధేయులుగా ఉంటున్నారు..?!

ముంచుకొస్తున్న ప్రమాదానికి ఎదురెళ్లితే ముందుగా నష్టపోయేది మనమే అని తెలిసి కూడా అధికారులు ఎందుకు తప్పులు చేస్తున్నారు..?!

ఒకరికి జరిగిన ప్రమాదం ద్వారా జీవితపు గుణపాఠం నేర్చుకోవాలి కదా..! అయినా నేర్చుకోకుండా అడిగే వారు లేరని ఆగడాలు శృతి మించితే ఏదో ఒక రోజు బోనులో నిలబడాల్సిందే., జైలు ఊచలు లెక్క పెట్టాల్సిందే., ఇప్పుడు జరిగిన ఫోన్ టాపింగ్ తో సహా.. ఇంతకుముందు జరిగిన ఎన్నో ఉదంతాలను ఉదాహరణలుగా తీసుకొని ఇక ముందు ప్రభుత్వ ఉద్యోగులు జాగ్రత్త పడతారని ఆశిద్దాం., రాజ్యాంగ అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తూ దేశ అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములవుతారని ఆకాంక్షిద్దాం.

**బి సుదర్శన్.**
బీఎస్సీ.ఎల్ ఎల్ బి., 9177334068

## రేవంత్ ముందు బిగ్ టాస్క్

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 23 :

పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ హాట్ గా సాగుతున్నాయి. గతేడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విక్టరీని అందుకుంది కాంగ్రెస్. దీంతో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్... బలమైన శక్తిగా తయారయ్యే పనిలో పడింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి తిరుగులేని శక్తిగా నిలవాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే... ఈ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి. కీలకంగా మారారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థానాల్లో విజయం సాధించింది. మేజిక్ ఫిగర్ దాటి దగ్గరగా ఉండటంతో... రేవంత్ సర్కార్ కొనసాగింపుపై అనేక అభిప్రాయాలు, విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసిన కాంగ్రెస్.... ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. గతంలో పార్టీని వీడిన కీలక నేతలను తిరిగి రప్పించటంలో సక్సెస్ కావటంతో పాటు.... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా గురి పెట్టింది. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలకు కండువా కప్పేసింది. మరికొందరూ కూడా లైన్ లో ఉన్నారంటూ.... సీఎంతో సహా ముఖ్య నేతలు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో టచ్ లో ఉన్నారంటూ... ఇటీవలే కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో మరింత అప్రమత్తమైంది కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆయన... అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. ఫలితంగా ఆయనకు సీఎం పీఠాన్ని ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఎంపీ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లలో గెలిచి... సత్తా చాటాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన కీలకంగా పని చేశారు. మెజార్టీ స్థానాల్లో ఆయన సూచించిన వారికే స్థానాలు దక్కాయి. దీంతో ఆయా అభ్యర్థుల గెలుపు బాధ్యతలు కూడా ఓ రకంగా రేవంత్ రెడ్డే తీసుకున్నట్లు అయింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పలువురు నేతలను తీసుకోవటమే కాకుండా... ఎంపీ టికెట్లు కూడా ఇచ్చారు. దీంతో ఆయా స్థానాల్లో విజయం రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా..ప్రస్తుతం అధికారంలో ఉండటంతో ఈ ఎన్నికల్లో 12కిపైగా స్థానాలను ఆశిస్తోంది కాంగ్రెస్. అయితే చాలా చోట్ల త్రిముఖ పోరు కనిపిస్తోంది. విజయం అంతా సులభంగా వచ్చేలా కనిపించటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు బీజేపీ బలమైన పోటీదారుడిగా ఉండటంతో పాటు కేసీఆర్ కూడా జనాల్లోకి వెళ్తున్నారు. మోదీ మ్యానియాతో మెజార్టీ సీట్లను కొట్టాలని కమలదళం చూస్తుండగా.... మెరుగైన స్థానాలను గెలిచి ప్రధాన పార్టీలకు సవాల్ విసరాలని బీఆర్ఎస్ చూస్తోంది. రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాల్లో హైదరాబాద్ మినహా మిగతా స్థానాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇందులో రెండు మూడు చోట్ల కాంగ్రెస్ కు వన్ సైడ్ గా ఉన్నప్పటికీ... మిగతా స్థానాల్లో విజయం కోసం గట్టిగా కష్టపడాల్సిన అవసరం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓ రకంగా రేవంత్ రెడ్డికి సవాల్ గా మారాయనే చెప్పొచ్చు. మెజార్టీ సీట్లలో పార్టీని గెలిచి... అధినాయకత్వం వద్ద రేవంత్ రెడ్డి మరోసారి సక్సెస్సు కొడతారా లేదా అనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది...!



# హనుమంతుడి వ్యక్తిత్వం నేటి యువతకు ఆదర్శం

**జయభేరి, దేవరకొండ :**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ దేవరకొండ పట్టణం గరుడాద్రి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకొన్న అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. నేటి యువతకు హనుమంతుడి వ్యక్తిత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తుచేశారు. హనుమంతుని యొక్క అత్యంత ప్రశంసనీయమైన లక్షణాలలో ఒకటి అతని అచంచలమైన భక్తి విధేయత. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ అతను శ్రీరాముడికి సేవ చేయడంలో ఎంతో నిబద్ధతలో ఉన్నాడో ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఈ అంకిత భావం యువతకు సవాళ్లను ఎదుర్కొనేందుకు ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని ఆయన గుర్తు చేశారు. హనుమంతుని బలం, ధైర్యం గమనించదగినవి, అతను అసాధారణమైన శారీరక శక్తిని కలిగి ఉన్నాడని, అతను వాటిని గొప్ప ప్రయోజనాల కోసం ఉపయోగించాడని ఆయన అన్నారు. శ్రీరాముడిని రక్షించడానికి భయంకరమైన శత్రువులను నిర్భయంగా ఎదుర్కొవడంలో హనుమంతుడి ధైర్యానికి అవధులు లేవని గుర్తు చేశారు. ఈ లక్షణాలు నేటి యువతకు అంతర్గత బలం యొక్క ప్రాముఖ్యతను బోధిస్తాయని అన్నారు. అదేవిధంగా హనుమంతుని వినయం అతనిని వేరుచేసే లక్షణం. వినయంలో హనుమంతుడికి ఎవరు సాటి నిలువరని, ఈ గుణమే నేటి యువతకు ఒక విలువైన పాఠమని ఆయన అన్నారు. హనుమంతుడి జీవితం నుండి నేర్చుకోవాల్సిన మరొక అంశం ఇతరులకు సేవ



చేయడంలో అంకితభావం. అతను నిస్వార్థంగా శ్రీరాముని సంక్షేమం కోసం తనను తాను అంకితం చేసుకున్నాడని, ఇతరుల అవసరాలను తన అవసరాల కంటే ముందు ఉంచాడని అన్నారు. ఈ నిస్వార్థ వైఖరిని నేటి యువతరం అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ గుణమే తమను తాము మించి ఆలోచించి సమాజానికి సానుకూలంగా స్పందించే గుణం నేటి యువతకు మార్గదర్శకంగా ఉంటుందని అన్నారు. హనుమంతుని వ్యక్తిత్వం నేటి యువత అనుకరించాలని కోరుకునే గుణాల నిధిని అందిస్తుందని ఆయన గుర్తు చేశారు. అతని అచంచలమైన భక్తి, బలం, ధైర్యం, వినయం, ఇతరులకు చేసే సేవ నేటి సమాజంలో జీవిత సవాళ్లను ఎదుర్కోవడంలో ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. హనుమంతుడి జీవితం దృఢ సంకల్పం కలిగి బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మారడంలో నేటి యువతకు మార్గనిర్దేశం చేసే శాశ్వతమైన దిక్సూచిగా ఉంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ కార్యదర్శి దొడ్డి అశోక్ కోశాధికారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, పానుగంటి మల్లయ్య, ఇమ్మడి భద్రయ్య, దొడ్డి అశోక్, దొడ్డి వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, వెంకటేశ్వర్లు, బెజవాడ నరేందర్, నక్క వెంకటేష్, పెరికేటి భాస్కర చారి తదితరులు పాల్గొన్నారు.




# త్వరలో ఫ్రీ బస్సులకు మంగళం

**జయభేరి, కరీంనగర్, ఏప్రిల్ 23:**

ప్రజల సమస్యలే అజెండాగా, కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ లో సోమవారం సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశంలో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. "గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో చాలా స్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించింది. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పై 100 రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకే విజయ అవకాశాలు ఎక్కువ ఉన్నాయి. కాంగ్రెస్ కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నరు. ప్రజలు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ మోసపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ కు చేసిందేమీ లేదు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా? ఒక్క గుడి కట్టాడా? ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చారా? ఒక్క రూపాయి పని చేయని బండి సంజయ్ కు ఓట్లు అడిగే అర్హత లేదు. మోదీ పదేళ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి. తెలంగాణకు ఏమీ చేయని బీజేపీకి, కరీంనగర్ కు నయాపైసా పని చేయని బండి సంజయ్ కు ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలి. రాష్ట్రంలో 8 నుంచి 10 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు వలన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుంది. ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలి. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారు. కష్ట కాలంలో నా వెంట నిలిచిన మీకు నేను అండగా ఉంటాను. భవిష్యత్తులో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ గెలుపు కోసం కష్టపడతాను. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారు, కాంగ్రెస్ లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఎవరు కూడా అధైర్యపడొద్దు అందరికి అండగా ఉంటాను" అని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# వాడుకుని వదిలేసే చరిత్ర కేసీయార్ది

- మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్
- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి



తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సేవలను వాడుకొని వదిలేసిన చరిత్ర కేసీఆర్ దని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్ పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయనకు వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు ఎంతో మేలు జరిగిందని వజ్రేష్ యాదవ్ అన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న ఇస్లావత్ సక్రూ నాయక్ రాష్ట్రంలోని బంజారా జాతిని ఏ తాటిపైకి తేవడానికి తెలంగాణ గిరిజన జాగృతిని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, మేడిపల్లి సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను గిరిజనులకు చాటి చెప్పడంతో పాటుగా వారిలో ఐక్యతకు దోహదం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరడం విశేషం. ఈ సందర్భంగా ఇస్లావత్ సక్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని పలువులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర కార్పొరేటర్లు అమర్ సింగ్, బీంరెడ్డి నవీన్ రెడ్డి, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజిరెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, దర్గా దయాకర్ రెడ్డి, కంది రంజిత్ కుమార్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, పాశం రాజు, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉప్పల్ లో బైక్ స్కిడ్ అయి యువకుడు..

**జయభేరి, ఉప్పల్, ఏప్రిల్ 23 :**

మేడ్చల్ జిల్లా ఉప్పల్ లో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఉప్పల్ లో బైక్ స్కిడ్ అయి యువకుడు కిందపడిపోయాడు. అతడి పై నుంచి బస్సు దూసుకెళ్లడంతో ఘటనా స్థలంలోనే యువకుడు మృతి చెందాడు. వర్షిత్ రెడ్డి అనే యువకుడు బైక్ పై వెళ్తుండగా కిందపడిపోయాడు. వెనుక నుంచి వస్తున్న బస్సు అతడి పైనుంచి పోవడంతో తీవ్రంగా గాయపడి వర్షిత్ రెడ్డి చనిపోయాడు. తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకొని గుండెలు బాదుకొని కన్నీంటిపర్యంతమయ్యారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడని వాపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఫ్లైఓవర్ నిర్మాణంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఫ్లైఓవర్ పనులు చేపటి రెండుమూడు సంవత్సరాలు గడిచిన ఇంకా పనులు పూర్తి కావడంలేదని మండిపడుతున్నారు. ఫ్లైఓవర్ కోసం తీసిన గుంతలతోనే యువకుడి ప్రాణాలు పోయాయని మృతుడి తల్లిదండ్రులు ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా ఫ్లైఓవర్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఉప్పల్, మేడిపల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం త్వరగా స్పందించి ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.





# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**జయభేరి, ఉప్పల్ :**

హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల లో చర్లపల్లి, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, డివిషన్లలో హనుమాన్ జయంతి సందర్భముగా మంగళవారం ఎమ్మెల్యే ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# తాడుబందు వీరాంజన్నకు ప్రత్యేక పూజలు



**జయభేరి, ఉప్పల్ :**

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా.. శ్రీ తాడుబందు వీరాంజనేయ స్వామి దేవాలయం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి రజిని దంపతులు.. మంగళవారం ఉదయం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం లోని శ్రీ తాడుబందు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దంపతు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మల్కాజిగిరి పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి రజిని దంపతులు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, రాము యాదవ్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం




**జయభేరి, దేవరకొండ :**

స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి P రవీందర్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ KVS హరీష్ బాబు అధ్యక్షుడు NVT కలసి కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాలు గ్రామాల నుంచి కోర్టు పనుల నిమిత్తం వచ్చే వారికి వేసవి తాపాన్ని తట్టుకోవడం కోసం ఈ చల్లని నీళ్లు ఎంతో అవసరమని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, రాపోలు నిరంజన్, బత్తుల అమర్, తాళ్ల సురేష్, SFI వెంకటేష్, డాన్స్ మాస్టర్ జగన్, కరెంట్ వెంకటేష్, అడ్వకేట్స్ గాజుల ఆంజనేయులు, వనం జగదీశ్వర్, రాములు, ఉప్పల రమేష్, యాదయ్య, రవికుమార్, శ్రీకాంత్, గణేష్, ఎర్ర కృష్ణ, ఎల్ కనక దుర్గ, వి పుష్పలత, M సురేష్, K శ్రీను, N సురేష్, కోర్టు సిబ్బంది శ్యామ్, గోవర్ధన్, మధు, క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భారీ ర్యాలీ

- అలియాబాద్ రామాలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**జయభేరి, ఏప్రిల్ 23 :**

హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం అలియాబాద్ లోని రామాలయం లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు, మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాలయం నుండి బస్టాండ్ వరకు బ్రహ్మోత్సవ శోభ యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. జై శ్రీరామ్. జై హనుమాన్ నినాదాలతో ర్యాలీ కొనసాగింది. అనంతరం భక్తులకు అలియాబాద్ మాజీ సర్పంచ్ గుర్క కుమార్ యాదవ్, కటికే రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇక ప్రతి యేడు నిర్వహించే జాతర మహోత్సవం కూడా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో సైతం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సైతం జాతరకు విచ్చేసిన భక్తులకు తగు ఏర్పాట్లు చేసింది.


# ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారు

- మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శం
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి.

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగా మంగళవారం మేడిపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాయమాటలతో ఇచ్చిన 6 గ్యారెంటీలు 4 నెలలకే ఆవిరైపోరాడంతో ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్, కేసీఆర్ కిట్, ఐ.టీ, పారిశ్రామిక రంగాలలో గణనీయ అభివృద్ధి, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో ఇంటింటికి మంచి నీరు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అందుకే తిరిగి అప్పటి రోజుల గురించి ప్రజలు ఇప్పుడు చర్చించుకుంటున్నారని.... ఒకవైపు కరెంటు కష్టాలు మరోవైపు.... నీళ్లు లేక కండ్ల ముందే చేతికొచ్చిన పంట ఎండిపోయి పంట నష్టం, పండిన పంట సరైన ధర లేక, పంటను కొనుగోలు చేయకుండా కల్లాల్లోనే మగ్గిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించకపోవడంతో రైతుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు... రైతు బంధు లేదు, రైతు భరోసా లేదు, వృద్ధులకు 4వేల పింఛన్ లేదు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పింఛన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదు... అందుకే ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ పై నమ్మకం పోయిందని గ్రామాలు, పట్టణల్లో ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం, విశ్వాసంతో కారు గుర్తుకే ఓటు వేయాలని ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీని వీడిన ముఖ్య నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకపోవడం, ప్రజల్లో వ్యతిరేకతతో



తిరిగి పార్టీ మారాలానే ఆలోచనలో ఉన్నారన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాలక మండలి ఆధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. గత మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి గెలిచిన తరువాత తిరిగి ఒక్కసారి ప్రజలకు కనిపించలేదని ఇప్పుడు మరో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెలికాప్టర్ వేసుకొని హలో అంటూ వస్తున్నారని తిరిగి బై బై చెప్పి వెళ్లిపోతారని ఏద్దేవా చేశారు.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి స్థానికంగా ఉంటూ ఎన్నో సేవా, సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే మనలో ఒకడిగా ఉంటూ మల్కాజ్గిరిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారన్నారు.

మేయర్ జక్క వెంకట్ రెడ్డిమాట్లాడుతూ.. నేడు 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... తమపై నమ్మకంతో అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడంలో అందరిని కలుపుకొని కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, కొడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మల్కాజ్ గిరి లోక్ సభ స్థానానికి నామినేషన్ల వెల్లువ

- మంగళవారం 12 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాల సమర్పణ - జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

**జయభేరి, ఏప్రిల్ 23 :**

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ లో భాగంగా మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ స్థానానికి పలువురు అభ్యర్థులు నామినేషన్ లు వేశారు. మంగళవారం నాడు 12మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా మేడ్ సత్యం రెండు సెట్లు దాఖలు చేయగా , తల్లాడ వెంకటేశ్వర్లు ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అలాగే రాష్ట్రీయ మానవ





పార్టీ అభ్యర్థిగా కె.వి.గీత కుమారి, విడుతలై చిరుతా యిగల్ కట్చ్ అభ్యర్థిగా మంచిని ఆంజనేయులు రెండు సెట్లు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. శ్రమజీవి పార్టీ అభ్యర్థిగా జక్కుల నర్సింలు, రాష్ట్ర సామాన్య ప్రజా పార్టీ అభ్యర్థిగా కొండా అప్పారావు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా కె.పి.విజయ కుమార్ నామినేషన్ వేశారు. అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా చేపూరి రాజు, స్వతంత్ర అభ్యర్థులుగా గంటా చరితరావు, దొంతుల భిక్షపతి, ముస్త్యాల రామచంద్రం ఒక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు.

# అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి

- ఎల్బీనగర్ వనస్థలిపురంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**జయభేరి, ఎల్బీనగర్ :**

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా జరిగిన శ్రీ హనుమాన్ శోభ యాత్ర లో పాల్గొని,స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి. మంగళవారం సాయంత్రం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గం లోని వనస్థలిపురం లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర ను ప్రారబించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి వారి సతీమణి శ్రీమతి రాగిడి రజిని, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, వారి సతీమణి జయ చంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి కమల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా జరిగిన



హనుమాన్ శోభ యాత్ర స్వామి యొక్క శోభాయాత్ర భారీ విగ్రహంతో అత్యంత శోభయమానంగా, అంగరంగ వైభవంగా భారీ ర్యాలీ నిర్వహించారు. వనస్థలిపురం నుంచి బీఎన్ రెడ్డి నగర్, మీదుగా సాయబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి టెంపుల్ వరకు చేరుకుంది. ఈ హనుమాన్ శోభ యాత్ర లో వేలాది మంది యూత్, హనుమాన్ భక్తులు పాల్గొని, త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో.. ఎల్.బి.నగర్ నియోజకవర్గ BRS ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూత్, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న విరాహత్ అలీ

**జయభేరి, హైదరాబాద్ :**

మీడియా రంగంలో ఉత్తమ పాత్రికేయుడిగా, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉద్యమ నాయకుడిగా దాదాపు మూడున్నర దశబ్దాలుగా విశిష్ట సేవలందిస్తున్న కే.విరాహత్ అలీ ఉత్తమ జర్నలిస్టు పురస్కారాన్ని అందుకున్నారు. మంగళవారం రాత్రి రవీంద్ర భారతిలో, సిల్వెల్ సంస్థ, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ, ఆర్.ఆర్. ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తమ సీనియర్ పాత్రికేయులకు పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులు అందించారు.

# పౌర్ణమి సందర్భంగా ప్రసాద దాతలకు సన్మానం కార్యక్రమం



**జయభేరి, దేవరకొండ :**

వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా మానస మేరకబా పిరమిడ్ ధ్యాన కేంద్రంలో వాసవి క్లబ్ కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు రమాదేవి దంపతులు దాన్య కేంద్రంకు వచ్చిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేసినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నీల బిక్షమయ్య, కార్యదర్శి ఆతుకూరి ఆంజనేయులు, కోశాధికారి కండే సత్యం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ, కార్యదర్శి మంచి కంటి పద్మ, కోశాధికారి కుంచకూరి శిరీష, ధ్యాన కేంద్రం స్థల దాత పద్మ, నిర్మాణ దాతలు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జనజాతర సభ విజయవంతమైంది

- తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి
- సభకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



**జయభేరి, ఏప్రిల్ 23 :**

శామీర్ పేట్ మండలం తుంకుంట మున్సిపాలిటీ పరిధిలోని అంతాయిపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభ ను విజయవంతం కావడం పట్ల తుంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా నిర్వహించిన జన జాతర సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ మధు యాష్కీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మైనంపల్లి హన్మంత్ రావ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, శామీర్ పేట్ మండల ఎన్నికల ఇంచార్జ్ నక్క ప్రభాకర్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, తో పాటు ఆయా మండలాలు, గ్రామాల నుండి విచ్చేసిన నాయకులు, కార్యకర్తల కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. కాగా ఈ సభ ఏర్పాట్లను 3 రోజుల నుంచి దగ్గరుండి పూర్తి చేసిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలి

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 23**

లోక్ సభ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బాహుబలి కాసాని అని కొనియాడారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి (కాంగ్రెస్ అభ్యర్థి), కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బీజేపీ)లకు బుద్ధి చెప్పాలని కోరారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు బుద్ధి చెప్పాల్సిందేనని అన్నారు. బీఆర్ఎస్ కు 8 నుంచి 10 ఎంపీ సీట్లు వస్తే కేంద్రంలో ఉన్న ఏ పార్టీ అయినా మన మాట వింటుందని కేటీఆర్ చెప్పారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 400 కాదు.. 200 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ కు 100 నుంచి 150 సీట్లు కూడా రావని చెప్పారు. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసే కాంగ్రెస్ పార్టీని అందరూ నిలదీయాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ గత పదేళ్లలో తెలంగాణకు చేసిందేమీ లేదని విమర్శించారు. చేవెళ్ల లోక్ సభ పరిధిలోని రాజేంద్రనగర్ లో నిర్వహించిన రోడ్ షోలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పైవ్యాఖ్యలు చేశారు.

# మూవీభేరి



## నయా లవ్‌బర్డ్స్ ఎవరంటే..?

బీటౌన్ లో చక్కర్లు కొడుతున్న నయా లవ్‌బర్డ్స్ ఎవరంటే..? వెంటనే చెప్పే పేర్లు బాలీవుడ్ లవర్ బాయ్ ఆదిత్యా రాయ్ కపూర్, లైగర్ భామ అనన్య పాండే. ఈ ఇద్దరూ చాలా రోజుల క్రితం స్పెయిన్‌లో జరిగిన కాన్సర్ట్ ఈవెంట్ వెళ్లిన టైంలో ఓ బ్రిడ్జిపై చక్కర్లు కొడుతూ అక్కడి అందాలను ఆస్వాదించారని తెలిసిందే. అనన్య పాండేను ఆదిత్యా రాయ్ కపూర్ హగ్ చేసుకున్న స్టిల్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. కాగా తన కూతురు వ్యవహారంపై యాక్టర్ చుంకీపాండే చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆదిత్యారాయ్ కపూర్‌తో రిలేషన్‌షిప్ విషయంలో మాట్లాడేందుకు అనన్య పాండే తన అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదన్నాడు చుంకీపాండే. అంతేకాదు ఆదిత్యా రాయ్ కపూర్‌తో రిలేషన్‌షిప్‌పై అనన్యపాండేకు ఓపెన్‌గా మాట్లాడే స్వేచ్ఛ ఉందన్నాడు. ఈ కామెంట్స్‌తో ఆదిత్యారాయ్ కపూర్‌తో అనన్య పాండే రిలేషన్‌షిప్‌లో ఉందని పరోక్షంగా చెప్పడమే కాదు.. రానున్న రోజుల్లో ఈ ఇద్దరూ పెండ్లి పీటలెక్కినా ఆశ్చర్యపోనవసరం లేదని తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. ఆశీఖి 2తో సూపర్ పాపులారిటీ సంపాదించుకున్న ఆదిత్యారాయ్ కపూర్.. ప్రస్తుతం Metro... In Dino చిత్రంలో నటిస్తున్నాడు. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చిన అనన్యపాండే.. లైగర్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. ఈ భామ ప్రస్తుతం కంట్రోల్, శంకర చిత్రాల్లో నటిస్తోంది.






## పుష్ప ది రూల్ ఫస్ట్ సింగిల్ వచ్చేస్తుంది..

టాలీవుడ్‌తోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సినిమా పుష్ప.. ది రూల్. సుకుమార్ డైరెక్షన్‌లో పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోన్న ఈ సీక్వెల్ పార్టులో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా ఎంటర్‌టైన్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. కాగా ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోపాటు సూపర్ హిట్ ఆల్బమ్ కూడా అందించాడు రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్. ఇక మ్యూజిక్ లవర్స్ ఎదురుచూస్తున్న అప్‌డేట్ రానే వచ్చింది. పుష్ప ది రూల్ తొలి పాట లాంఛ్‌కు రెడీ అయింది. పుష్ప ది రూల్ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు సాయంత్రం 4:05 గంటలకు లాంఛ్ చేయబోతున్నట్టు మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించారు. దీంతోపాటు ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ తేదీని కూడా ప్రకటించనున్నారు. మొత్తానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ ఎలాంటి సాంగ్స్ రెడీ చేశాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఇటీవలే భారీ అంచనాల మధ్య విడుదలైన టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. టీజర్ యూట్యూబ్‌లో 138 వాచింగ్ హవర్స్‌లో 110 మిలియన్ వ్యూస్, 1.55 మిలియన్ లైక్స్‌తో సోషల్ మీడియాలో నంబర్ 1 స్థానంలో టాప్ ట్రెండింగ్‌లో నిలిచి.. సెన్సేషనల్ రికార్డు సొంతం చేసుకున్నట్టు ఇప్పటికే వార్త కూడా నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప ది రూల్ ఆడియో హక్కులను అన్ని భాషల్లో పాపులర్ కంపెనీ భూషణ్ కుమార్ టీ సిరీస్ దక్కించుకుంది. ఈ మూవీ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సుధీర్‌బాబు హరోం హర నుంచి కనులెందుకో సాంగ్



టాలీవుడ్ హీరో సుధీర్‌బాబు నటిస్తోన్న చిత్రం హరోం హర. Sudheer18గా పాన్ ఇండియా స్టోరీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని సెహరి ఫేం జ్ఞానసాగర్ ద్వారకా కథనందిస్తూ.. డైరెక్ట్ చేస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఈ మూవీ కాన్సెప్ట్ టైటిల్ వీడియోతోపాటు పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి కనులెందుకో అంటూ సాగే రెండో పాట ప్రోమోను లాంఛ్ చేశారు. వెంగి సుధాకర్ రాసిన ఈ పాటను చేతన్ భరద్వాజ్ కంపోజిషన్‌లో నిఖిత శ్రీవల్లి పాడింది. రేపు సాయంత్రం 4:05 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మూవీ 1989 బ్యాక్ డ్రాప్‌లో చిత్తూరులోని కుప్పం నేపథ్యంలో సాగే స్టోరీతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు తెరకెక్కిస్తున్నారు. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. హరోం హర తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీలో సుధీర్‌బాబు కుప్పం యాసలో మాట్లాడబోతున్నాడని సమాచారం. ఈ చిత్రానికి అరవింద్ విశ్వనాథన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నాడు.

## ఎన్టీఆర్‌తో ఆటపాట..

గత కొంతకాలంగా పూజాహెగ్డేకు అదృష్టం కలిసి రావట్లేదు. ఇటు తెలుగులో అటు బాలీవుడ్‌లో సైతం ఈ భామ చేసిన సినిమాలు ఆశించిన విజయాల్ని సాధించలేకపోయాయి. దాంతో ప్రస్తుతం ఈ అమ్మడు సినిమాలకు కాస్త విరామాన్ని ప్రకటించింది. కొంత టైమ్ తీసుకున్నా పర్లేదు కానీ మంచి కథాంశాలను ఎంచుకోవాలనే ఆలోచనలో ఉందట ఈ మంగళూరు సోయగం. తాజా సమాచారం ప్రకారం ఎన్టీఆర్ 'దేవర' చిత్రంలో పూజాహెగ్డే ప్రత్యేక గీతంలో నర్తించనున్నట్లు తెలిసింది. ద్వితీయార్ధంలో వచ్చే ఈ ఐటెంసాంగ్‌ను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారట దర్శకుడు కొరటాల శివ. మాస్ మెచ్చేలా సంగీత దర్శకుడు అనిరుథ్ ఈ పాట కోసం మాస్ బీట్‌తో మంచి ట్యూన్‌ను సిద్ధం చేశారని అంటున్నారు. ఐటెంసాంగ్ కోసం పలువురు నాయికల పేర్లను పరిశీలించిన దర్శకుడు కొరటాల శివ, చివరకు పూజాహెగ్డేను ఖరారు చేశారని అంటున్నారు. ప్రస్తుతం 'దేవర' చిత్రీకరణ దశలో ఉంది. దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com